www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | బుధవారం | 13 నవంబర్ 2024




Published from : Hyderabad,Sanagareddy

పేజీలు :05 వేల : 5.00

# ఎసిబి అనగానే.. ఢిల్లీకి వెళ్లిన కెటిఆర్



ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నెదర్లాండ్స్ రాయబారి మరిసా

## మొబైల్ కంపెనీలకు డాటా ఇచ్చి, కులగణనకు ఎందుకివ్వరు?

- బిఆర్ఎస్, బిజెపిలు తోబుట్టువుల్ను గవర్నర్ వద్ద 15 రోజులుగా కెటిఆర్ ఫైలు పెండింగ్
- ఆయన ఢిల్లీ రాగానే గవర్నర్ను కూడా పిలిపిస్తున్నారట - మోదీ లీగల్లీ కన్వర్టెడ్ ఒబిసి
- ఢిల్లీలో ఇండియన్ ఎక్స్ప్రెస్ 'అడ్డా' కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ హైదరాబాద్,నవంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : 'బిజెపి, బిఆర్ఎస్ల మధ్య నేను తేడా చూడను. రెండూ తోబుట్టువులే. కెటిఆర్ ఢిల్లీకి వచ్చి రెండు రోజులైంది. మేము ఆయనకు వ్యతిరేకంగా ఏసిబి కేసులో విచారణకు అను మతి ఇవ్వాలని గవర్నర్ను కోరాము. అది పెండింగ్లో ఉంది. కెటిఆర్ ఇక్కడకు వచ్చి కూర్చున్నారు. గవర్నర్ను కూడా ఇక్క డికి పిలిచినట్లు వింటున్నాం. కెసిఆర్ కుటుంబానికి వ్యతిరే కంగా తెలంగాణ ప్రభుత్వం ఏ అడుగు వేసినా ఆటంకం కలు గుతుంది. ఎసిబి కేసులో విచారించాలంటే 17 ఎ కింద గవ ర్నర్ అనుమతి కావాలి. ఆ ఫైలు గవర్నర్ వద్ద 15 రోజులుగా పెండింగ్లో ఉంది. ఇవన్నీ మనం అర్థం చేసుకోవాల'ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మహారాష్ట్రలో పోటీ చేసేందుకు టిఆర్ఎస్ ను జాతీయ పార్టీ బిఆర్ఎస్ కెసి ఆర్ మార్చారని, మరి ఇప్పుడు మహారాష్ట్ర ఎన్నికలలో ఆ పార్టీ ఎందుకు పోటీ చేయడం లేదని ప్రశ్నించారు. నిజంగా మోదీకి కెసిఆర్ వ్యతిరేకమైతే మోదీని ఓడించండి అని పిలుపునివ్వొచ్చు కదా? అని అన్నారు. తన కారణంగా కాంగ్రెస్ పార్టీ అంటే వ్యతిరేకత ఉండొచ్చు కానీ, తెలంగాణకు, టిఆర్ఎస్కు మద్దతు తెలిపిన శరద్పవార్ ఎన్సిపి పార్టీనైనా గెలిపించండి అని మహారాష్ట్రలో కెసిఆర్ ప్రచారం చేయవచ్చు కదా అ అన్నారు. ఇవన్నీ పరిశీలిస్తే ఆ రెండు పార్టీల బంధం సులు వుగా అర్థమవుతోందన్నారు. ప్రతీ సందర్భంలో బిఆర్ఎస్ బిజెపి నుంచి ప్రత్యక్షంగానో పరోక్షంగానో లాభం పొందుతుందని, ఎవరికి ఈ విషయం తెలియదనుకుంటారని,

మిగతా 2 లో..

# లగచర్ల వెనుక బిఆర్ఎస్ !



- గ్రామంలో భారీగా పోలీసు బలగాల మోహరింపు
- 16 మంది అరెస్టుబీ పోలీసుల అదుపులో మరో 57 మంది
- కీలక సూత్రదారి సురేశ్ అని ఐజి వెల్లడి

కొడంగల్,నవంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో సోమవారం కలెక్టర్ సహా అధికారులు, వారి కార్లపై దాడి చేసిన ఘటనకు సంబం ధించి ఇప్పటివరకు 16 మందిని అరెస్టు చేయగా, మరో 57 మంది అదుపులో ఉన్నట్లు ఐజి సత్యనారాయణ తెలిపారు. ఈ ఘటనలో బిఆర్ఎస్ నేతగా చెబుతున్న సురేశ్ అనే వ్యక్తి కీలకంగా వ్యవహరి స్తున్నట్లు ఐజి చెప్పారు. ఫార్మా కంపెనీ భూసేకరణ నిమిత్తం ప్రజా భిప్రాయ సేకరణ కోసం సోమవారం ఉదయం దుద్యాల మండల పరిధి లగచర్ల గ్రామానికి వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, 'కడ' ప్రత్యేకాధికారి వెంకట్రెడ్డిలపై భూబా ధితులైన రైతులు కొందరు దాడులు చేసి కార్లను ధ్వంసం చేసిన ఆక స్మిక ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. రైతుల దాడిలో జిల్లా కలెక్టర్ సైతం ప్రాణాలను సైతం గుప్పిట్లో పెట్టుకుని అక్కడ నుంచి శరవేగంగా నిష్క్రమించిన విషయం సంచలనం సృష్టించింది. రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం కావడంతో స్పందించిన పోలీసులు అర్ధరాత్రి దాదాపు 500 మంది ప్రత్యేక బలగాలతో గ్రామానికి చెరు కున్నారు. నిందితులను దొరికిన వారిని దొరికినట్లు పట్టుకుని స్టేష న్కు తరలించారు. లగచర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ సురేష్ సమావేశస్థలి వద్ద కలెక్టరు మాయ మాటలు చెప్పి అక్కడి నుంచి గ్రామానికి వెళ్లేలా పథకం రూపొందిం చారని పోలీసులు తెలిపారు. కొంతమంది కుట్ర పూరితంగానే రైతుల ముసుగులో దాడులు చేయడం జరిగిందన్నారు. అధికారులపై దాడు లకు ప్రేరేపించిన సురేష్పై పోలీసులు కేసులు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. సురేష్ రాజ్ ఫోన్ కాల్ రికార్డ్ను పరిశీలించిన పోలీసులు ఉదయం నుంచి దాడులు జరిగే సమయానికి దాదాపు 30 నుంచి 40 సార్లు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్రెడ్డితో ఫోన్లో మాట్లాడినట్లు పోలీసుల విచారణలో తేలింది. వీరితో ఫోన్ మాట్లాడుతున్న సమయంలోనే మాజీ ఎంఎల్ఎ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ 5 నుంచి 6 సార్లు ఫోన్ సంభాషణ జరి పినట్లు పోలీసులు పోలీసుల విచారణలో వెల్లడైంది. అయితే పోలీసులు మాత్రం లగచర్ల గ్రామంతో పాటు తండాలలో గాలింపు చర్యలు చేపట్ట డంతో అక్కడి రైతులు, గ్రామాల ప్రజలు తమ ఇండ్లలకు తాళాలు వేసి పంట పొలాల మీదుగా వారి బంధువుల ఇండ్లకు చేరుకున్నట్లు తెలు స్తుంది. పట్టుబడిన నిందితులపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్ల డించారు. విధులను బహిష్కరించిన ప్రభుత్వ ఉద్యోగులు జిల్లా కలెక్టర్పై దాడికి నిరసన కొడంగల్ ప్రభుత్వ ఉద్యోగులు మంగళ వారం నాడు తమ విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. జిల్లా మెజిస్ట్రేట్ అయిన జిల్లా కలెక్టర్కే భద్రత లేకపోతే చిన్నపాటి ఉద్యోగులమైన తమకు ఇక ఎలాంటి భద్రత ఉంటుందని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులపై దాడులకు పాల్పడితే వారికి కఠిన శిక్షలు పడేటట్లు ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు.

**నిందితులను కఠినంగా శిక్షించాలి : సిపిఐ నేత సురేష్**

జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, కొడంగల్ 'కడ' ప్రత్యేకాధికారిపై రైతుల ముసుగులో దాడులకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని సిపిఐ జిల్లా నాయకులు సురేష్ డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీ ఏర్పా టును వ్యతిరేకించే హక్కు ఆ గ్రామ ప్రజలకు, రైతులకు ఉంటుంది కానీ ప్రజాభిప్రాయ సేకరణ కోసం వచ్చిన అధికారులపై దాడులు చేయడం ప్రజాస్వామ్యంలో మంచి పరిణామం కాదన్నారు. అభివృద్ధి చేయాలని ప్రభుత్వాలు ఆలోచన చేసినప్పుడు ఆ ప్రాంత ప్రజల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని ఏకపక్ష నిర్ణయాలు ఎప్పుడు సరికాద న్నారు. దాడులను ప్రోత్సహించే సంస్కృతి ఆమోదయోగ్యం కాదన్నారు. ఎవరు ఎవరిపై దాడి చేసినా అది మంచి సంస్కృతి కానే కాదన్నారు. అధి కారులపై దాడికి కారకులైన వారందరిపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సురేష్ డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో కొత్తగా 4 డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్

- నకిలీ ఔషధాల తయారీదారులపై కఠిన చర్యలు


కలెక్టరేట్లలో ఫిర్యాదుల విభాగం ఆకస్మిక తనిఖీల కోసం స్టేట్ విజిలెన్స్ టీమ్ : మంత్రి దామోదర రాజనర్సింహ్మ

హైదరాబాద్,నవంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : డ్రగ్స్కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్లలో కంప్లైంట్ సెల్స్ ఏర్పాటు చేయాలని, ఈ మేరకు మంగళవారం, డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులతో వెంగళరావునగర్లోని డీసీఏ ఆఫీసులో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెడిసిన్కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ, ఆకస్మిక తనిఖీల

మిగతా 2 లో..



# ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని పాదయాత్ర చేపట్టనున్న బీజేపీ




- అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పాదయాత్ర చేయాలని నిర్ణయం
- మూసీ ప్రాంతంలో రాత్రి బస చేయాలని బీజేపీ నిర్ణయం

మిగతా 2 లో..

# రాష్ట్రంలో కొత్తగా 4 డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్

ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది 21,639 తనిఖీలు నిర్వహించి, 3416 సంస్థలపై(మెడికల్ షాప్స్, మానుఫాక్చరింగ్ యూనిట్స్, %వి%.) యాక్షన్ తీసుకున్నామని డీసీఏ అధికారులు మంత్రికి తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్ ఒక్కటే ఉందని, దీనివల్ల ఎక్కువ సాంపిల్స్‌ను టెస్ట్ చేయలేకపోతున్నామని అధికారులు మంత్రికి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో(1956) ప్రారంభమైన ఈ ల్యాబులో నెలకు గరిష్ఠంగా 400 సాంపిల్స్ మాత్రమే పరీక్షించగలుగుతున్నామని వివరించారు. ఈ ఏడాది ఇప్పటివరకూ 3255 సాంపిల్స్ మాత్రమే టెస్ట్ చేయగలిగామని తెలిపారు. 2014 నాటికి సుమారు 20 వేల మెడికల్ షాపులు ఉంటే, ఇప్పుడు 45 వేలకు పెరిగాయని.. కానీ, గత పదేండ్లలో కొత్తగా డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్ రాలేదని, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచలేదన్నారు.ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా కొత్త ల్యాబులను ఏర్పాటు చేస్తామని మంత్రి అధికారులకు తెలిపారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న ల్యాబ్ ఆధునీకరణ, కొత్తగా 4 ల్యాబుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మషల్కర్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం 71 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మాత్రమే ఉన్నారని, కనీసం 150(అడిషనల్‌గా ఇంకో 80 పోస్టులు) మంది అవసరం అని అధికారులు మంత్రికి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారితో చర్చించి అవసరమైనమేర పోస్టులు మంజూరు చేయిస్తామని మంత్రి తెలిపారు.డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను వారు పనిచేస్తున్న ఏరియాకే పరిమితం చేయొద్దని, ర్యాండమ్‌గా ఇతర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల పరిధిలోని సంస్థల్లో తనిఖీలకు పంపించాలని డీజీ కమలాసన్‌రెడ్డిని మంత్రి ఆదేశించారు.డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, డీఎంహెచ్‌వోలతో కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు. మెడిసిన్ ధరలు, నాణ్యత విషయంలో నిబంధనలు ఉల్లఘించే హాస్పిటళ్ల సమాచారాన్ని డీఎంహెచ్‌వోలకు అందజేయాలని, ఆయా హాస్పిటళ్లపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. హాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్‌ను(మత్తును కలిగించే మెడిసిన్) విచ్చలవిడిగా అమ్ముతున్నవారిపై నిఘా పెట్టాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ దవాఖాన్లకు పంపిణీ చేసే మెడిసిన్ కొనుగోలు విషయంలో టీజీఎంఎస్ఐడీసీకి అవసరమైన సహకారాన్ని డీసీఏ(డ్రగ్ కంట్రోల్ అథారిటీ) అందించాలని మంత్రి సూచించారు. టీజీఎంఎస్ఐడీసీకి మెడిసిన్ సప్లై చేసే సంస్థల మానుఫాక్చరింగ్ యూనిట్స్‌ను డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని, ర్యాండమ్‌గా మెడిసిన్ సాంపిల్స్ సేకరించి టెస్ట్ చేయాలని ఆదేశించారు. మెడిసిన్ ప్రొక్యూర్‌మెంట్‌కు ముందు తర్వాత కూడా ఈ ప్రక్రియ కొనసాగించాలన్నారు. నిబంధనలు పాటించకపోయినా, నాసిరకం మెడిసిన్ అని తేలినా, ఆయా సంస్థలను బ్లాక్‌లిస్టులో పెట్టాలని సూచించారు. టీజీఎంఎస్ఐడీసీ పరిధిలో ఉండే సెంట్రల్ మెడికల్ స్టోర్స్‌ను కూడా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని, అక్కడ మెడిసిన్ సరియైన విధానంలో భద్రపరుస్తున్నారో, లేదో చెక్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వచ్చే పేషెంట్లకు నాణ్యమైన మెడిసిన్ అందించేలా డీసీఏ, టీజీఎంఎస్ఐడీసీ చర్యలు ఉండాలన్నారు. సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, డీసీఏ డీజీ వి.బి.కమలాసన్‌రెడ్డి, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్ సహదేవరావు, డీసీఏ జాయింట్ డైరెక్టర్ జి.రాందాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని పాదయాత్ర చేపట్టనున్న బీజేపీ

హైదరాబాద్ ,నవంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని నిరసిస్తూ బీజేపీ తెలంగాణలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పాదయాత్రలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు డిసెంబర్ 1వ తేదీ నుంచి ఈ పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపింది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో పాటు 420 ఇతర హామీలు ఇచ్చిందని... ఈ హామీలు అమలు చేయడం లేదని ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. నియోజకవర్గాల వారీగా పాదయాత్ర చేపట్టి ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని బీజేపీ నిర్ణయించింది. అదే సమయంలో ఈ నెల 15వ తేదీన లేదా 16వ తేదీన మూసీ పరీవాహక ప్రాంతాల్లో రాత్రి వేళల్లో బస చేయాలని బీజేపీ నేతలు నిర్ణయించారు. మూసీ ప్రాంతంలో బస చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ చేసిన నేపథ్యంలో బీజేపీ ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నేతృత్వంలో రాత్రివేళ అక్కడ బస చేయనున్నారు.

# ప్రియాంక గాంధీపై ఈసీకి ఫిర్యాదు చేసిన ఎల్‌డీఎఫ్

- కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారన్న ఎల్‌డీఎఫ్
- మతపరమైన ప్రదేశాలను దుర్వినియోగం చేశారని ఫిర్యాదు
- ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఈసీకి సమర్పించిన ఎల్‌డీఎఫ్



హైదరాబాద్ ,నవంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : వయనాడ్ కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంకగాంధీ వాద్రాపై ఎల్‌డీఎఫ్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. వయనాడ్ లోక్ సభ ఎన్నికల ప్రచారం సమయంలో ఆమె మతపరమైన ప్రదేశాలను దుర్వినియోగం చేశారని ఎల్‌డీఎఫ్ ఫిర్యాదు చేసింది. తద్వారా కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆరోపించింది. వయనాడ్ లోక్ సభ నియోజకవర్గ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా నవంబర్ 10న ప్రియాంకాగాంధీ ఓ చర్చిలో ప్రార్థనలు చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలను ఎల్‌డీఎఫ్ ఎన్నికల కమిషన్‌కు సమర్పించింది. ఆ ఫొటోలు, వీడియోల్లో ప్రియాంకాగాంధీతో పాటు ఎమ్మెల్యే, కేరళ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధిఖీ, వయనాడ్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎన్డీ అప్పచన్ ఉన్నారు.

# బీజేపీ లీగల్ సెల్ న్యాయవాదిపై హత్యాయత్నం



హైదరాబాద్,నవంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : బీజేపీ లీగల్ సెల్ న్యాయవాది కళ్యాణ్ వంశీకర్‌పై హత్యాయత్నం జరిగింది. ఖైరతాబాద్ ఇందిరానగర్ కాలనీకి చెందిన కళ్యాణ్ మంగళవారం ఉదయం ఐదున్నర గంటల సమయంలో ఖైరతాబాద్ పోలీసస్టేషన్ నుంచి ఐమాక్స్ వైపు మార్నింగ్ వాక్ చేస్తుండగా ఈ దాడి జరిగింది. ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు ఏం చేస్తున్నావని ప్రశ్నించి కత్తితో దాడి చేశారు. దాడిలో కళ్యాణ్ ఛాతీ కింద, మోచేతి కింద భాగంలో గాయాలయ్యాయి. మరో 3 చోట్ల స్వల్ప గాయాలయ్యాయి. దాడి అనంతరం దుండగులిద్దరూ అదే ద్విచక్ర వాహనంపై పారిపోయారు. ఆ వెంటనే కళ్యాణ్ తన సోదరుడైన ఖైరతాబాద్ బీజేపీ అధ్యక్షుడు ఆదర్శ్‌కు ఫోన్ చేసి తనపై హత్యాయత్నం జరిగిందని చెప్పారు. ఆ తర్వాత ఇద్దరూ కలిసి ఖైరతాబాద్ పోలీసస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. కళ్యాణ్‌కు రక్తస్రావం అవుతుండటంతో తొలుత గాంధీకి, అనంతరం గ్లోబల్ ఆస్పత్రికి తరలించారు.

# రైతును ముంచిన నకిలీ విత్తనాలు



మహబూబాబాద్,నవంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : మహబూబాబాద్ జిల్లాలో నాసిరకం విత్తనాల వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకొచ్చింది. ఈ వానాకాలంలో ఓ ప్రైవేటు కంపెనీకి చెందిన వరి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు విషయం తెలిసి లబోదిబోమంటున్నారు. జిల్లాలోని నర్సింహులపేట మండలంలోని రామన్నగూడెం, ముంగిమడుగు, కౌసల్యదేవిపల్లి, జయపురం గ్రామాలకు చెందిన సుమారు 50 మంది రైతులు మండల కేంద్రంలోని ఓ ఎరువుల దుకాణం నుంచి సదరు కంపెనీకి చెందిన విత్తనాలను 10 కేజీలకు రూ.900 చొప్పున కొనుగోలు చేసి వరి పంట వేశారు. పంట పెరుగుదల ఆశించిన మేరకు లేకపోవడం, అన్నీ బెరుకులు ఉండడంతో నట్టేట మునిగామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయశాఖ అధికారులు విచారణ జరిపి నాసిరకం విత్తనాలు సరఫరా చేసిన కంపెనీపై కఠిన చర్యలు తీసుకొని, తమకు నష్టపరిహారం అందేలా చూడాలని బాధిత రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలావుండగా, ఓ కంపెనీకి చెందిన వరి వంగడంతో రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయంపై తమకు ఎవరూ ఫిర్యాదు చేయలేదని మండల ఏవో వినయ్‌కుమార్ తెలిపారు. లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

# ఎనభై ఫీట్లుగా సంగారెడ్డి బైపాస్ రోడ్డు విస్తరణ

- రూ.12 కోట్లు మంజూరు చేయించిన జగ్గారెడ్డి
- బసవేశ్వర, శివాజీ, అంబేద్కర్, మహాత్మగాంధీ, నెహ్రూ, రాజీవ్‌గాంధీల పేరిట ఆరుచోట్ల జంక్షన్లు
- 2.5కి.మీలు పాదయాత్ర చేసి పరిశీలించిన జగ్గారెడ్డి
- ప్రజలు, వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని అన్ని శాఖల అధికారులకు జగ్గారెడ్డి ఆదేశం





సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : ఎనభై ఫీట్లుగా సంగారెడ్డి పట్టణంలోని అల్విన్ బైపాస్‌రోడ్డును విస్తరించడానికి రూ.12 కోట్లను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి విడుదల చేయించారు. ఐబీ గెస్ట్‌హౌజ్ నుండి నేషనల్ హైవే సమీపంలోని గుర్రపు బొమ్మ వరకు 2.5 కిలోమీటర్లు ఈ రహదారిని విస్తరించే క్రమంలో మంగళవారం జగ్గారెడ్డి సమీక్షించారు. మున్సిపల్, ఆర్అండ్‌బి, ఎలక్ట్రిసిటీ, హెచ్ఎండీఏ అధికారులతో కలిసి బైపాస్ రోడ్డులో పర్యటించారు. రోడ్డు మధ్యలో సింగిల్ స్టోన్‌తో డివైడర్ ఏర్పాటు చేయాలని, ప్రజలు, వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని ఆదేశించారు. రహదారి విస్తరణలో భాగంగా డబ్బాలను తాత్కాలికంగా తొలగించి, పనులు పూర్తికాగానే అదే చోట మళ్లీ డబ్బాలు ఏర్పాటు చేయించాలని సూచించారు. 2.5కి.మీలు జగ్గారెడ్డి పాదయాత్ర చేస్తూ వ్యాపారులు, ప్రజల సలహాలు స్వీకరించారు. రహదారి విస్తరణ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి చెప్పారు. కాగా ఐబీగెస్ట్ నుండి గుర్రపు బొమ్మ వరకు ఆరుచోట్ల జంక్షన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బసవేశ్వర, శివాజీ, అంబేద్కర్, మహాత్మగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, రాజీవ్‌గాంధీల పేరిట ఈ జంక్షన్లు ఉండాలన్నారు.

# దివ్యాంగులైన ప్రతి విద్యార్థి పేరుని భవిత సెంటర్ లో నమోదు చేసుకోవాలి

**- ఎన్.శంకర్ మండల విద్యాధికారి**



సదాశివపేట,నవంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట పట్టణంలో గల భవితా సెంటర్ ను మంగళవారం నాడు సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. భవితా సెంటర్ లో నిర్వహించిన ఫిజియోథెరపీ కార్యక్రమంలో సి.ఎం.ఓ వెంకటేశం పాల్గొని మండలంలోని ప్రతి గ్రామంలో గల దివ్యాంగులైన విద్యార్థుల వివరాలను భవిత సెంటర్లో నమోదు చేసుకుని, దివ్యాంగులైన విద్యార్థులకు వచ్చే ప్రతి ఒక్క సదుపాయాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు మండలంలో ఏదైనా గ్రామంలో దివ్యాంగులైన విద్యార్థుల వివరాలను నమోదు చేయించనట్లయితే భవిత సెంటర్ ఇంచార్జీ ఉపాధ్యాయుడు లాయిక్ 9395367205 ఫోన్ ద్వారా సంప్రదించి వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ విద్యాసాగర్ మరియు సిఆర్పి రాజేశ్వరి పాల్గొన్నారు.

# గుంతల రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలి

- **కొత్తగా బీటీ రోడ్లు నిర్మాణం చేపట్టాలి**
- **నిర్లక్ష్యంగా ఉన్న అధికారుల పై చర్యలు తీసుకోవాలి**
- **సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**
- **సంగారెడ్డి డిప్యూటీ యస్ ఈ కి వినతి పత్రం**



సదాశివపేట,నవంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా గుంతలమైన రోడ్లను వెంటనే బాగు చేయాలని, బి.టి రోడ్లు నిర్మాణం వెంటనే చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి డిప్యూటీ ఎస్ సి అబ్దుల్ అలీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా జిల్లా వ్యాప్తంగా అనేక రోడ్లు గుంతల మయమై ప్రజలు, రైతులు, విద్యార్థులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లాలో చేరుకు, వడ్లు, పత్తి సీజన్ ప్రారంభం అయి రైతులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నేషనల్ హైవే రోడ్లు, సదాశివపేట నుండి సింగూరు మరియూ ఇతర గ్రామాల రోడ్లు, దౌలతాబాద్ గణేష్ గడ్డ రోడ్డు, కంకోల్ రాయి కోడ్ రోడ్, ఇంద్రశం వీటితో పాటు అనేక రోడ్లు అధ్వాన్నంగా గుంతల మయం అయిపోయి ప్రమాదాలు జరుగుతున్న నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున రని విమర్శించారు. నిర్లక్ష్యంగా ఉన్న తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. నరసింహులు నాయకులు బి.యాదవ రెడ్డి, కూరకుల రాజయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

**- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి**








నర్సాపూర్,నవంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని ఎమ్మెల్యే సునితారెడ్డి అన్నారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక స్థితిగతులు బాగాలేక వైద్యం చేయించుకునే స్థోమతలేక అనేక మంది అప్పులు చేసి ఇబ్బందులపాలవుతున్నారు కావున వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు , రుస్తుంపేట గ్రామానికి చెందిన ఏ.రమేష్ గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ముఖ్య మంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకోగా వారికి మంజూరైన రూ. 60,000/బి అరవై వేల రూపాయల చెక్కును నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో అలాగే రుస్తుంపేట గ్రామానికి చెందిన ఎం. బాలమణి భర్త: రమేష్ కి మంజూరైన 48000/- వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.నర్సాపూర్ పట్టణానికి చెందిన దుర్గప్ప గారి లక్ష్మి భర్త :సంజీవ్ గౌడ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 23000/- చెక్కును అందించారు అలాగే నర్సాపూర్ మండల్ ఇబ్రహీంబాద్ చెందిన బి. మొగులయ్య తండ్రి కిష్టయ్య. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 23,000/- వేల రూపాయల చెక్కును అదే గ్రామానికి చెందిన బి.లక్ష్మయ్య తండ్రి భూమయ్య కి 16000/- చెక్కును అందించారు శివంపేట మండల గొట్టిముక్కుల గ్రామానికి చెందిన ప్రభాకర్ కి 9000/-వేల రూపాయల చెక్కును నుండి మంజూరైన అందజేశారు అలాగే నర్సాపూర్ మున్సిపల్ పట్టణం జగన్నాథరావు కాలనీకి చెందిన సందాని కి ముఖ్యమంత్రి సహాయ నిధి ఉందా మంజూరైన 42000 /- వేల రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు అలాగే కాగజ్ మద్దూర్ గ్రామానికి చెందిన సత్తయ్య తండ్రి :కిష్టయ్యకు 37,000/- వేల రూపాయలు లబ్ధిదారులకు. అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# కలెక్టర్ పై దాడిని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన




హత్నూర,నవంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : భూసేకరణకై ప్రజాభిప్రాయ సేకరణ కొరకు వెళ్ళిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఇతర అధికారులపై ప్రజల దాడిని ఖండిస్తూ, మంగళవారం సంగారెడ్డి జిల్లా మండల కేంద్రంలోని హత్నూర తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు దరించి, కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఫర్విన్ షేక్, మాట్లాడుతూ అధికారులపై దాడులు చేయడం సరైన విధానం కాదని ఏదైనా ఉంటే కూర్చొని చర్చించుకోవాలి తప్ప దాడికి పాల్పడం మంచిది కాదన్నారు. ఏది ఏమైనా కలెక్టర్ పై దాడి చేసిన ఎవరిని వదిలిపెట్టకూడదని చట్టపరంగా దాడికి పాల్పడిన ప్రతి ఒక్కరిని శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ దావూద్ హైమద్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కులగణన సర్వేను పరిశీలించిన జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ స్వప్న



హత్నూర,నవంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి కులగనన ఇంటింటి సర్వేను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ హత్నూర ప్రత్యేక అధికారి స్వప్న అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుండ్ల మాచనూర్, గ్రామంలో కులగణన సర్వేను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సమగ్ర సర్వే ఇంటికి వెళ్లి పకడ్బందీగా సర్వే నిర్వహించాలని ప్రజలు అనేక సందేహాలు చేస్తుంటారని అందుకు ఎన్యుమరేటర్ల బాధ్యతయుతంగా నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని ఆమె సూచించారు. సర్వే చాలా మంచి కార్యక్రమం ప్రజలు సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని ఆమె అన్నారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లే విధంగా కృషి చేయాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను పొరపాట్లకు తావివ్వకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ సర్వే నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజి రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సునితారెడ్డి



నర్సాపూర్,నవంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : నర్సాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి నాయనమ్మ ఇటీవల మృతి చెందారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి దశదిన కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం గౌడ్, వెన్నవరం మోహన్ రెడ్డి, పడిగె నర్సింలు, శ్రీను నాయక్, నాగరాజు, నర్సింలు, మధు సుదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ రాయరావు చెరువులో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

నర్సాపూర్,నవంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : పురపాలక సంఘం నర్సాపూర్ పరిధిలోని రాయారావు చెరువు యందు జిల్లా మత్స్య సహకార సంఘం వారి ఆధ్వర్యంలో స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి వాకిటి సునీత లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, మత్స్యకార ఏడి మల్లేష్ చేప పిల్లలను వదలడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో ఎం మధులత, వైస్ చైర్మన్ నయీముద్దీన్, మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్, కౌన్సిలర్ ఎరుకల యాదగిరి, నర్సింగరావు, సూరారం నరసింహులు, సత్యం గౌడ్, శివకుమార్, జ్ఞానేశ్వర్, షేక్ హుస్సేన్, రాకేష్ గౌడ్, నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# అదనపు కలెక్టర్ ను కలసిన ఎమ్మెల్యే




సంగారెడ్డి,నవంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి పై అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కలిశారు. సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు చర్చించారు. ధాన్యం కొనుగోలు విషయంలో నిర్లక్ష్యం తగదని ధాన్యం కొనుగోలుకు రైతులకు అవసరమయ్యే అన్ని ఏర్పాట్లను చేయాలని అదనపు కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు. సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద బస్ షెల్టర్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బస్సుల కోసం రోడ్డుపైనే పడిగాపులు కస్తున్నారని వెంటనే షెల్టర్, మూత్రశాలు ఏర్పాటు చేయాలని కోరారు.

# రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్**



గుమ్మడిదల,నవంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : రైతులను ఇబ్బంది పెట్టకుండా ఆరబెట్టుకున్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మాధురి మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాస్ సూచించారు. గుమ్మడిదల నల్లవల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు ఆమె మాట్లాడుతూ మండలంలో ఉన్న కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ అధికారులు వ్యవసాయ అధికారులకు సహకరించాలని తెలిపారు. రైతులు ఎక్కడైనా ఇబ్బందులకు గురైనట్లయితే వెంటనే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ గంగాభవాని, ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, మండల పరపతి సంఘం చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, సీఈవో లక్ష్మణ్ నాయక్, ఏఈఓ లు రైతులు తదితరులున్నారు.

# ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రాజెక్టు మేనేజర్ జయశ్రీ రాజ్ తనిఖీ




గుమ్మడిదల,నవంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : మండల పరిధిలోని కొత్తపల్లి, కానుకుంట ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ జయశ్రీ రాజ్ తనికీ మంగళవారం నిర్వహించారు ధాన్యం కొనుగులుకు సంబంధించిన రికార్డ్స్ ను పరిశీలించి కేంద్రానికి వచ్చిన ధాన్యం వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా జయశ్రీ రాజ్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగులు పక్రియను వేగవంతం చేయాలని, రైతులు తాము పండించిన ధాన్యాన్ని నాన్యత ప్రమాణాలు పాటించి కేంద్రానికి తీసుకొని సంబంధిత వ్యవసాయ అధికారి వద్ద టోకెన్ తీసుకోవాలని సూచించారు ధాన్యం విక్రయించిన రైతులకు కొనుగోలు రశీదును అందజేశారు కార్యక్రమములో ఏపీఎం-శివకుమార్, సిసిలు కృష్ణ, మెహర్, బుక్ కీపర్లు- మాదవి, కల్పన, రైతులు కమిటీ సభ్యులు తదితరులున్నారు.

# కోట్లతో నర్సాపూర్ పట్టణ అభివృద్ధి పురపాలక చైర్మన్ అశోక్ గౌడ్



నర్సాపూర్,నవంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : అమృత్ 2.0 లో భాగంగా నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి 12 కోట్ల నిధులతో మంచినీటి సరఫరా నిర్వహణ నిమిత్తం రెండు ట్యాంకులు నిర్మాణం చేయుటకు స్థల పరిశీలన కొరకు పురపాలిక చైర్మన్ దుర్గప్ప, అశోక్ గౌడ్ ప్రజారోగ్య విభాగం డిప్యూటీ ఇంజనీర్ కృష్ణమోహన్, పురపాలిక అసిస్టెంట్ ఇంజనీర్ కిష్టయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ అన్వేష్ రెడ్డి కాంట్రాక్టర్ సల్మాన్ రాజ్ వార్డు కౌన్సిలర్లు, ఎరుకలి యాదగిరి, సంఘసాని సురేష్ గారు పురపాలిక వార్డు అధికారులు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, సానిటరీ ఇన్స్పెక్టర్ సల్ల మురలీమోహన్, వర్క్ ఇన్స్పెక్టర్ భూపాల్ మరియు పురపాలక సిబ్బంది ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : గుర్తు తెలియని వ్యక్తి మృతి పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని హైదరాబాద్-ముంబై జాతీయ రహదారిపై ఒక వ్యక్తి అప స్మారక స్థితిలో ఉండగా పటాన్ చెరు పోలీసులకు స్థానికల నుంచి సమాచారం అందజేయగా సమాచారం అందుకున్న పోలీసులు అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంలో పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రి మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో భాగంగా వైద్యం పొందుతూ 11.11.2024 రోజున సదరు వ్యక్తి మృతి చెందారని సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ వైద్యులు తెలిపారు. ఈ విషయంపై పటాన్ చెరు ఎస్.ఐ కుర్షిద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మీడియాతో లేపా తెలిపారు

# కార్మికుల సమస్యల పైన అసెంబ్లీలో ప్రస్తావిస్తా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూణంలేని సాంబశివరావు



సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : కార్మికుల సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తామని వారి సమస్యల పైన నిండు అసెంబ్లీలో ప్రస్తావిస్తానని అన్నారు చాలీచాలని వేతనాలతో మున్సిపల్ అంగన్వాడి ఆశ వర్కర్ మధ్యన భోజనం గ్రామపంచాయతీ కార్మికులు పనిచేస్తుందన్నారు వీరి సమస్యల పైన నిరంతరం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కూడా చేపడతామని హెచ్చరించారు ఈ సందర్భంగా నాయకులతో మాట్లాడుతూ కార్మికుల సమస్యల పైన ఎమ్మెల్యేతో పలు విషయాలు నాయకులు చర్చించడం జరిగింది. భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు కూడా సిద్ధపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రకాష్ రావు జిల్లా కార్యదర్శి జలోదిన్ సిపిఐ డివిజన్ నాయకులు నర్సింలు ఆనంద్ చిరంజీవి అశోక్ సతీష్ అజార్ రుబ్బిన పూజ తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా వెంకటేశ్వర్లు



కొండాపూర్,నవంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : కొండాపూర్ సిఐగా వెంకటేశ్వర్లను నియమిస్తూ మల్టీజోన్ 2 ఐజి సత్యనారాయణ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ సిఐగా పనిచేస్తున్న చంద్రయను మల్టీజోన్ 2 కు బదిలీ చేశారు. నూతన సీఐ గా బదిలీపై వచ్చిన వెంకటేశ్వర్లు ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రూపేశ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కొండపూర్లో సిఐగా బాధ్యతలు స్వీకరించారు.

# జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ మెదక్ లో ఉద్యోగాలు

**నర్సాపూర్,నవంబర్ 13 ( మెతుకు సీమ న్యూస్) : జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ మెదక్ లో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, 13-11-2024 వ తేదీ నుంచి 23-11-2024 వ తేదీ వరకు దరఖాస్తును నేరుగా రిజిస్టర్ పోస్టు లేదా కొరియర్ ద్వారా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మెదక్ కోర్టు సముదాయంలో అందించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మి శారద బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టెనో టైపిస్ట్ పోస్ట్ కు18 సంవత్సరాల నుండి 34 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని, ఎస్సీ ,ఎస్టీ,బి సి డబ్ల్యూ ఎస్ అభ్యర్థులకు ఐదు సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాలు, ఎక్స్ సర్వీస్ మెన్ కు 12 సంవత్సరాల వయసు సడలింపు ఉంటుందన్నారు. గుర్తింపు పొందిన విద్యాలయం నుంచి డిగ్రీ కలిగి ఉండి, ఇంగ్లీష్ షాట్ హాండ్ లో 120 ష.జూ.ఎ స్పీడ్ లేదా ఇంగ్లీష్ హయ్యర్ గ్రేట్ టైపు రైటింగ్ లో 45 ష.జూ.ఎ స్పీడ్ కలిగిన వారు అర్హులన్నారు. రికార్డ్ అసిస్టెంట్ పోస్ట్ కు పదవ తరగతి విద్యార్హత కలిగి ఉండాలని ,18 సంవత్సరాల వయసు నుంచి 34 సంవత్సరాల వయసు కలిగి ఉండాలని, వయసు సలింపు పై విధంగా అర్హులవుతారు అన్నారు. వచ్చిన దరఖాస్తుల (స్క్రూటీని అనంతరం ఈనెల 30న హాల్ టికెట్లు అందజేస్తారని,7-12-2024 రోజున రాత పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తు ఫారం తో పాటు ఓసి, బీసీ అభ్యర్థులు 800 రూపాయలతో డీడీని, ఎస్సీ ఎస్టీ కేటగిరి అభ్యర్థులు 400 రూపాయల డిడిని " ద సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మెదక్" పేరు మీద పంపాలన్నారు.**

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com